## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.29-06-2018.**

## అత్యాచారం కేసులో నిందితునికి 7 సం॥ జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో 2011వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.189/2011 సెక్షన్ 417, 376 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, ముత్యాలంపాడుకు చెందిన లింగాల విధ్యాసాగర్(31)కు ఈ రోజు అనగా ది.29.06.2018న 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు వారు నిందితునకు 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,500/- జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, రామకృష్ణాపురంలో ఉంటు ప్రైవేట్‌గా టీచర్ ఉద్యోగం చేస్తున్న ఒక మహిళను, ఒక సంవత్సరం నుండి పై నిందితుడు వెంటపడి ప్రేమిస్తున్నానని నమ్మించి 2010 సంవత్సరంలో ఆమెతో గుడిలో దండలు మార్చుకుని వివాహం చేసుకుని ఇద్దరు ఒకటి అయ్యారు ఇద్దరూ కలసీ శారీరకంగా కలసి జీవిస్తుండగా ది.28.03.2011న ఆ మహిళ తల్లి ఆమెను నిలదీసి పై నిందితుడిని ఇంటికి పిలచి అడుగగా, నా తల్లిదండ్రులను ఒప్పించి పెద్దలలో మీ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటాను అని నమ్మ బలికి అదే రోజు రాత్రి 11 గంటలకు ఆ మహిళను తన స్నేహితుడి ఇంటికి తీసుకుని వెళ్ళి మరలా ఆమెతో శారీరకంగా కలసి మరుసటిరోజు మా ఇంటికి వెళ్ళి బట్టలు తీసుకుని వస్తాను పెళ్ళి చేసుకుందాము అని చెప్పి వెళ్ళి తిరిగి రాకపోవడంతో అతని గురించి విచారించి అతనిని కలసి అడుగా నీచేతనైన పని చేసుకో నిన్ను పెళ్ళి చేసుకోవడం మా ఇంటిలోవారికి ఇష్టం లేదు అని చెప్పడంతో అంతట సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యన్నారాయణగారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, ముత్యాలంపాడుకు చెందిన లింగాల విధ్యాసాగర్(31)పై కేసు నిరూపించ బడటంతో, 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి బబిత గారు, ఈ రోజు అనగా ది.29.06.2018న నిందితునకు 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో, 8 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---